ప్రజాశక్తి

ఆదివారం 26 ఫిబ్రవరి 2023 | 5 | శ్రీకాకుళం

కుల రాజకీయాలను రెచ్చగొట్టొద్దు : కృష్ణదాస్

టెక్కలి రూరల్: ఎమ్మెల్సీ ఎన్నికలను అడ్డుపెట్టుకుని కుల రాజకీయాలతో రెచ్చగొట్టడానికి విపక్షాలు పావులు కదుపుతున్నాయని వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. శనివారం ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఆధ్వర్యాన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ప్రధానమైన కాపు, కళింగ, వెలమ సామాజిక తరగతులకు రెండు చొప్పున శాసనసభ్యులు పదవులున్నాయని అన్నారు. జిల్లాలో మరో ప్రధానమైన యాదవ సామాజిక తరగతికి సముచితమైన పదవిని ఇవ్వాలనే సిఎం జగన్ స్థానిక సంస్థల కోటాలో నర్తు రామారావును శాసనమండలికి ఎంపిక చేశారని చెప్పారు. కొంత మంది టిడిపి నాయకుల అండతో కాపుల ప్రతినిధులమని కొందరు కుల రాజకీయాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల్లో తమకు ఉన్న ఓట్లు ఎన్ని ఉన్నాయని ఒకసారి ఆలోచించుకుని ఉంటే ఇలాంటి పనికి ముందుకు వచ్చేవారు కాదన్నారు. సమావేశంలో వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థులు సీతంరాజు సుధాకర్, నర్తు రామారావు, మామిడి శ్రీకాంత్, పేరాడ తిలక్, కిల్లి కృపారాణి, వాణి పాల్గొన్నారు.

రాలుతున్న పూత

30 శాతం మామిడి దిగుబడి గగనమే

ప్రజాశక్తి - ఆమదాలవలస

జిల్లాలో మామిడి సీజన్ ఆశాజనకంగా ప్రారంభమైందని రైతులు సంబరపడినా నెల గడిచేసరికి తారుమారైంది. ఈ సారి చెట్లకు జల్లు పూతలు(మగ పుష్ప రేణువులు) ఎక్కువగా వచ్చి రాలిపోవడంతో దిగుబడి గణనీయంగా తగ్గే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో సుమారు 12 వేల ఎకరాల్లో మామిడి సాగవుతోంది. జిల్లాలోని 30 మండలాల్లో 5,402 ఎకరాల్లో సాగవుతోంది. గతేడాది డిసెంబరు, ఈ ఏడాది జనవరిలో పంటకు అనుకూల వాతావరణం ఉండటంతో సుమారు 80 శాతం పైనే చెట్లకు పూత వచ్చింది. ఎకరాకు రూ.10 వేల వరకు ఖర్చు చేసి పూతకు తెగుళ్లు సోకకుండా రసాయనిక మందులు పిచికారీ చేశారు. ఈ ఏడాది మామిడికాయల ధర టన్ను రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు ధర పలుకుతుందని భావించి తోటలను కొనుగోలు చేశారు. జనవరి చివరి వారం నుంచి ఎండలు తీవ్రం కావడంతో 60 శాతం మేర జల్లు మామిడి పూతలు కావడంతో రాలిపోయాయి. దీంతో 30శాతం దిగుబడి రావడం గగనమే అని వాపోతున్నారు. పూతలు, పిందెలకు తెగుళ్లు సోకకుండా కొందరు రెండోసారి మూడోసారి సైతం రసాయనిక మందులు పిచికారీ చేస్తున్నారు.

పెట్టుబడి వచ్చేనా..

ఏటా 43,216 మెట్రిక్ టన్నుల కాయలు దిగుబడి వస్తోంది. స్థానిక అవసరాలు పోగా, 50శాతం ఎగుమతి అవుతున్నాయి. ఎక్కువగా జ్యూస్ పరిశ్రమలు, మామిడి తయారీకి వీటిని వినియోగిస్తున్నారు. అయితే ఏడాది అధిక మంచు, ఎండల తీవ్రతకు మామిడి పిందెలు రాలిపోతాయని చెబుతున్నారు. ఈ ఏడాది కూడా మామిడి పూత ఆలస్యమైంది. మంచు ప్రభావంతో ఉన్న పూత కూడా రాలిపోవడంతో పెట్టుబడి చేతికి వచ్చే అవకాశం లేదని ఆందోళన చెందుతున్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

అనుకూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఈ ఏడాది 85 శాతానికి పైనే మామిడి పూతలు వచ్చాయి. అయితే అధికంగా వచ్చిన మగ పుష్పరేణువులు(జల్లు పూతలు) రాలిపో వడంతో సుమారు 35 శాతం పంట దిగుబడి వచ్చే అవకాశం ఉంది. పిందె రాలే బోరాను లీటరుకు రెండు గ్రాములు, ప్లానోఫిక్స్ అనే రసాయన మందును లీటరుకు 1.3 మిల్లీలు మేరకు చెట్లకు పిచికారీ చేయాలి. నీరు పారుదల చేస్తే ఎండల తీవ్రతకు పిందెలు రాలకుండా నివారించవచ్చు.

-వరప్రసాదరావు, జిల్లా ఉద్యాన అధికారి

చంద్రబాబు పాలన అంతా వంచనే

● ప్రజలే తగిన బుద్ధి చెప్పారు ● రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి, అర్బన్

చంద్రబాబు పాలనలో అన్ని తరగతులూ వంచనకు గురయ్యారని, 2024 ఎన్నికల్లో వారే తగిన బుద్ధి చెప్తారని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధకశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. స్థానిక వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు. చంద్రబాబు పాలనలో వెనుకబడిన తరగతులపై సామాజిక దురహంకారం ప్రదర్శించారని ఆయన గుర్తు చేశారు. చంద్రబాబు పేరు చెప్తే ఒక మంచి పనైనా గుర్తుస్తుందా? అని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వం ఏం చేసిందో గడప గడపకు వెళ్లి చెప్పగలుగుతున్నామని, చంద్రబాబు చెప్పగలరా అని అన్నారు. గ్రామాల్లో సర్పంచ్, విఆర్ఒ కూర్చోవడానికి ఈ 70ఏళ్లలో ఒక్క భవనం లేదని, ఇప్పుడు ప్రతి పంచాయతీకి ఒక మంచి భవనం కట్టి ఇచ్చామని తెలిపారు. చంద్రబాబు సైకో పాలన పోవాలన్నారని, ఎవరు సైకో నో ప్రజలకు తెలుసునన్నారు. చంద్రబాబు తమ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి మంత్రి పదవులు ఇచ్చారని, ఇప్పుడు ప్రజాస్వామ్యం కోసం మాట్లాడుతున్నారని విమర్శించారు. టిడిపి హయాంలో ఎమ్మెల్యేగా ఉన్న రోజాను ఏడాది పాటు సస్పెండ్ చేశారని గుర్తు చేశారు. పోలీసులు లేకుండా వస్తే.. నడి రోడ్డు మీద తేల్చుకుందామంటూ 14ఏళ్ల సిఎంగా చేసిన వ్యక్తి అలానే మాట్లాడుతారని ప్రశ్నించారు. 2024 ఎన్నికల్లో గెలుపెవరిదో తేల్చుకుందామని ఆయన అన్నారు. యువగళంలో లోకేష్ రకరకాల వేషాలు వేస్తున్నారని విమర్శించారు. సిఎం జగన్మోహన్‌రెడ్డిని అనుకరిస్తూ సిఎం కావాలని కలలు కంటున్నారని అన్నారు. జూనియర్ ఎన్‌టిఆర్‌ని లోకేష్ రాజకీయాల్లో రమ్మంటున్నారని, చంద్రబాబు ఆయనను ఎలా పక్కన పెట్టారో అందరికీ తెలుసునన్నారు. మంత్రితో పాటు పలాస మున్సిపల్ మాజీ ఛైర్మన్ కోత పూర్ణచంద్రరావు ఉన్నారు.

మాట్లాడుతున్న మంత్రి సీదిరి అప్పలరాజు

కార్మికులను ఆదుకోకుంటే పోరాటం

● సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి.నాగేశ్వరరావు ● గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేత

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

రోడ్డున పడిన చిలకపాలెం టోల్ ప్లాజా కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఉపాధి కల్పించి ఆదుకోవాలని, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేస్తామని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి.నాగేశ్వరరావు హెచ్చరించారు. శనివారం టోల్ ప్లాజా కార్మికులను పనిలోకి తీసుకోవాలని కోరుతూ శ్రీకాకుళం నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించి, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలకపాలెం టోల్ ప్లాజా ఎత్తి వేయడంతో 2007 నుంచి పనిచేస్తున్న 106 మంది కార్మికులు రోడ్డున పడ్డారని అన్నారు. వీరికి మడపాం, నాతవలస టోల్ ప్లాజాల్లో వెంటనే ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. టోల్ ప్లాజాను అర్థాంతరంగా 2022 డిసెంబర్ 7న ఎత్తివేసి ఇక్కడి ఆదాయం నాతవలస, మడపాం టోల్ ప్లాజాల్లో సర్దుబాటు చేసిన నేషనల్ హైవే అధికారులు 15ఏళ్లుగా పనిచేస్తున్న 106 మంది కార్మికులను అక్కడ సర్దుబాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాకు దూరంగా అనకాపల్లి, విశాఖపట్నం వంటి సుదూర ప్రాంతాల టోల్ ప్లాజాల్లో 60మంది కార్మికులను వెళ్లాలని చెప్పడం అన్యాయమని అన్నారు. నేషనల్ హైవే అధికారులు కార్మికులను రెండు టోల్ ప్లాజాల్లో సర్దుబాటు చేసి విధుల్లో కొనసాగించాలని, గ్రాట్యూటీ చెల్లించాలని డిమాండ్ చేశారు. రోడ్డున పడ్డ కార్మికులను ఆదుకోవాలని, కార్మికుల సమస్య పరిష్కరించాలని కోరుతూ అధికారులు, స్పీకర్, రెవెన్యూశాఖ మంత్రి, ప్రజా ప్రతినిధులను కలిసి కార్మికులు విన్నవించినా నేటికీ ప్రభుత్వంలో చలనం లేకపోవడం దారుణమన్నారు. కార్మికులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా అర్థాంతరంగా కార్మికులను రోడ్డున పడేస్తే వారి కుటుంబాలు ఏ విధంగా బతకాలని, వారి పిల్లలు స్కూల్ ఫీజులు ఏ విధంగా చెల్లించాలని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, నాయకులు కె.నాగమణి, అల్లు సత్యనారాయణ, చిలకపాలెం టోల్ ప్లాజా ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు డి.వి.నర్సింహులు, వి.వెంకటరమణ, ఎ.వి.ఆర్.మూర్తి, టి.అప్పారావు, పి.రాము, బి.రాజేశ్వరరావు, మురళీ, శంకరనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించి, ధర్నా చేస్తున్న సిఐటియు నాయకులు, కార్మికులు

ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి

సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ

ఘనంగా ప్రారంభమైన ఇఫ్టూ రాష్ట్ర మహాసభలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

దేశంలో ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడాల్సిన అవసరం ఉందని సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కె.లక్ష్మీనారాయణ అభిప్రాయపడ్డారు. శనివారం స్థానిక శాంతినగర్ కాలనీలోని కళింగ భవన్‌లో ఇఫ్టూ 9వ రాష్ట్ర మహాసభలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలుత ఎన్‌టిఆర్ మున్సిపల్ మైదానం నుంచి ఏడు రోడ్ల కూడలి, కృష్ణా పార్కు, డేఅండ్‌నైట్ కూడలి, అంబేద్కర్ జంక్షన్, ఆర్ట్స్ కళాశాల మీదుగా కళింగ భవన్ వరకు కార్మిక ప్రదర్శన నిర్వహించారు. అరుణోదయ ఉద్యమ కళాకారులు విప్లవ గీతాలను ఆలాపించి, ప్రజలను చైతన్యపరిచారు. ఇఫ్టూ జెండాను రాష్ట్ర అధ్యక్షులు ప్రసాద్ ఆవిష్కరించి, మహాసభలను ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం ముంచుకొస్తోందని, పెట్టుబడిదారీ వ్యవస్థలో సంక్షోభాలు సర్వసాధారణమని కారల్ మార్క్స్ పేర్కొన్నది అక్షరాల నిజమవుతోందని అన్నారు. కేంద్రంలో మోడీ, షాల నేతృత్వాన దేశం ఫాసిస్టు పాలనవైపు ప్రయాణం సాగిస్తోందన్నారు. సంక్షోభాలు నివారించాలంటే పెట్టుబడుదారి వ్యవస్థను కూల్చకతప్పదని మార్క్స్ ఆ నాడే చెప్పారని గుర్తుచేశారు. జాతీయ ప్రధాన కార్యదర్శి బి.ప్రదీప్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఎదురవుతున్న సవాళ్లపై ఐక్య పోరాటాలతోనే అడ్డుకోవాల్సిన అవసరం ఉందని, అందుకు కార్మికులంతా ఒక్కటై పోరాడేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సన్నశెట్టి రాజశేఖర్, మట్ట ఖగేశ్వరరావు, తాండ్ర ప్రకాష్, ఎం.లక్ష్మీ, భూషణం, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక ప్రదర్శనగా వెళ్తున్న ఇఫ్టూ నాయకులు, కార్మికులు

తగ్గేదేలే...

ప్రజాశక్తి -శ్రీకాకుళం ప్రతినిధి

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల పర్వం ఈ నెల 27తో ముగియనుంది. అప్పటివరకు కొంత ఉత్కంఠ కొనసాగనుంది. ఎన్నిక ఏకగ్రీవమవుతుందని భావించిన పార్టీకి ఒక స్వతంత్ర్య అభ్యర్థి పోటీలో ఉంటానని భీష్మించుకు కూర్చోవడం ఇందుకు కారణంగా కనిపిస్తోంది. వైసిపి తరుపున పార్టీ అధిష్టానం సూచించిన నర్తు రామరావు అభ్యర్థిగా ఈ నెల 23న నామినేషన్ దాఖలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లుగా ఉన్న ఎంపిటిసిలు, జెడ్‌పిటిసిలు, కౌన్సిలర్లు 90శాతం మంది వైసిపి నుంచి గెలిచిన వారే ఉండటంతో టిడిపి నుంచి పోటీ ఉండదని అంతా భావించారు. స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు వేసినా వారిని ఏదో రకంగా పోటీ నుంచి విరమింపచేసి ఏకగ్రీవం చేసుకుంటామని వైసిపి జిల్లా పెద్దలు భావించారు. అనూహ్యంగా ఎపి పంచాయతీరాజ్ ఛాంబర్, తూర్పుకాపు సామాజిక తరగతి, ఇతర సంఘాల అభ్యర్థిగా ఎపి పంచాయతీరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆనెపు రామకృష్ణ నామినేషన్ దాఖలు చేయడం వైసిపి నాయకులు ఊహించలేకపోయారు. రాష్ట్రంలో ఆరు చోట్ల వైసిపి పార్టీ నుంచే సింగిల్ నామినేషన్ దాఖలు కాగా జిల్లాలో మాత్రం స్వతంత్ర అభ్యర్థి పోటీగా నామినేషన్ దాఖలు చేయడం, పోటీలో ఉంటామని ఆయా సంఘాలు గట్టిగా చెప్తుంటంతో వైసిపిలో కలవరం మొదలైంది. ఏక్రగీవ్రం చేసుకుంటే ప్రశాంతంగా ఉండొచ్చని భావించిన పార్టీ పెద్దలకు ఈ వ్యవహారం కొంత తలనొప్పిగా మారింది. పార్టీకి మెజార్టీ ఓట్లు ఉన్న నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికను ఏకగ్రీవమయ్యేలా చూడాలని అధిష్టానం ఇప్పటికే జిల్లా పార్టీ పెద్దలకు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నిక ఏకగ్రీవం అంశం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బొత్స, మంత్రులు ధర్మాన, సీదిరి అప్పలరాజు, పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్‌కు ప్రస్తుతం ఒక సవాల్‌గానే మారింది. ఎన్నికను ఏకగ్రీవం చేసేందుకు వారిలో కొందరు ఇప్పటికే రంగంలోకి దిగినట్లు సమాచారం. సామ, దాన, భేద, దండోపాయాలు ప్రయోగించడానికి సిద్ధమవుతున్నట్లు చర్చ నడుస్తోంది. అభ్యర్థితో పాటు సంఘాల నాయకులకు ఫోన్‌చేసి పోటీ నుంచి తప్పు కోవాల్సిందిగా సుతిమెత్తగా చెప్తున్నట్లు తెలిసింది. నామినేషన్ల ఉపసంహరణకు మరో రెండు రోజులే ఉండటంతో ఒత్తిళ్లు, బెదిరింపులు కూడా మరింత తీవ్రంగా ఉండొచ్చన్న అంచనాతో స్వతంత్ర అభ్యర్థి మద్దతుదారులు అంచనా వేస్తున్నారు. అయినా తగ్గేదేలే అని వారు అంటున్నారు

స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ సత్తా చాటాలని స్వతంత్ర్య అభ్యర్థి మద్దతుదారులు ఉవ్విళ్లూరుతున్నారు. వైసిపికి ఏకగ్రీవంగా సీటును కట్టబెట్టడం కంటే పోటీలో నిలబడి ఓడిపోయినా పర్వాలేదని చెప్తున్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత పంచాయతీలు, మండల పరిషత్‌లకు నిధులు, విధులు ఇవ్వకుండా ఉత్సవ విగ్రహాలుగా మార్చేసిందని తమకు అవకాశం కల్పిస్తే మండలిలో తమ గళం వినిపిస్తామంటూ చెప్తున్నారు. పార్టీలకు అతీతంగా తమకు మద్దతు ఇవ్వాలని పంచాయతీరాజ్ ఛాంబర్ తరుపున అభ్యర్థిస్తున్నారు. తూర్పు కాపు సామాజిక తరగతికి ఎమ్మెల్సీ సీటు ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ వారు కూడా స్వతంత్ర అభ్యర్థికి మద్దతుగా నిలుస్తామని బహిరంగంగానే చెప్తున్నారు. వైసిపిలో ఇది కొంత కలవరపాటుకు గురిచేస్తోంది. ప్రస్తుతం వైసిపి తరపున పోటీ చేస్తున్న అభ్యర్థి యాదవ సామాజిక తరగతికి చెందిన వ్యక్తి కావడం, స్థానిక సంస్థల్లో వారికి పెద్దగా ప్రాతినిధ్యం లేకపోవడం వారి ఆందోళనకు ఒక కారణంగా కనిపిస్తోంది. సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జెడ్‌పిటిసిలు గెలుపొందిన వారిలో తూర్పుకాపుకు కొంత ప్రాతినిధ్యం బాగానే ఉంది. గెలిచినంత బలం లేకపోయినా సామాజిక తరగతిపరంగా మొగ్గుచూపినా వైసిపికి కొంత నష్టం కలగకమానదు. ఎన్నికలు మరో ఏడాది కాలంలో జరగనున్న సమయంలో పార్టీలో ఈ రకమైన అనైక్యతను ఎవరూ వాంఛించడం లేదు.

ఎమ్మెల్సీ ఎన్నిక పరిస్థితులను అంచనా వేసిన పార్టీ పెద్దలు సామాజిక తరగతి నినాదాన్ని తిప్పికొట్టే ప్రచారాన్ని మొదలు పెట్టారు. ఎమ్మెల్సీ ఎన్నికలను అడ్డుపెట్టుకుని సామాజిక రాజకీయాలతో రెచ్చగొట్టడానికి విపక్షాలు పావులు కదుపుతున్నాయంటూ మాజీ డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణదాస్ శనివారం టెక్కలిలోని ఓ సమావేశంలో వ్యాఖ్యానించడం ఇందుకు అద్దం పడుతోంది. జిల్లాలో ప్రధానమైన కాపు, కళింగ, వెలమ సామాజిక తరగతులకు ఇద్దరేసి చొప్పున ఎమ్మెల్యేలు ఉన్నారని, జిల్లాలో మరో ప్రధానమైన యాదవ సామాజిక తరగతికి సముచితమైన పదవిని ఇవ్వాలనే ఉద్దేశంతోనే సిఎం జగన్మోహన్‌రెడ్డి స్థానిక సంస్థల కోటాలో నర్తు రామారావుని ఎంపిక చేశారంటూ సమర్థించుకునే ప్రయత్నం చేశారు. కొంతమంది టిడిపి నాయకుల అండతో కాపు సామాజిక తరగతి ప్రతినిధులమని ఆ తరగతిని రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారంటూ టిడిపిపై విరుచుకుపడ్డారు. అయితే టిడిపిలో కొందరు పార్టీ పెద్దల పరిస్థితి విచిత్రంగా ఉంది. అధికార పార్టీ ఒత్తిళ్లు, బెదిరింపులు ఉంటాయని తెలిసినా స్వతంత్ర్య అభ్యర్థిగా ధైర్యంగా బరిలో దిగిన రామకృష్ణను ప్రోత్సాహించాల్సిన ఆమదాలవలస నియోజకవర్గ టిడిపి పెద్ద ఒకరు నామిషనేషన్ ఉపసంహరించుకోవాల్సిందిగా ఆయనపై ఒత్తిడి చేస్తున్నారన్న చర్చ పార్టీలో నడుస్తోంది. గెలుపోటములతో సంబంధం లేకుండా అధికార పార్టీని ఎదుర్కోవాల్సిన టిడిపి ఎన్నికకు దూరంగా ఉండటంతో పాటు స్వతంత్ర్య అభ్యర్థిని సైతం రంగంలో నుంచి తప్పుకోవాలని సూచించడం ద్వారా తీవ్ర విమర్శలు పాలవుతోంది. అధికార పార్టీ ఎమ్మెల్సీ సీటు గెలుచుకునేందుకు మార్గం సుగమం అయ్యేలా టిడిపి వేస్తున్న అడుగులతో రాబోవు రోజుల్లో పార్టీకి మరింత నష్టం చేకూరనుందనే చర్చ నడుస్తోంది.

నామినేషన్ దాఖలు చేస్తున్న రామకృష్ణ (ఫైల్)

పది పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించండి

మాట్లాడుతున్న బాలల హక్కుల కమిషన్ సభ్యులు సీతారాం

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఏప్రిల్ 3వ తేదీ నుండి నిర్వహించనున్న పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. శనివారం నగరంలోని డిఇఒ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది ఎంతమంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఎంతమంది, సప్లిమెంటరీ రాస్తున్న వారెంత మంది, జిల్లా వ్యాప్తంగా ఎన్ని పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు, వికలాంగ విద్యార్థుల కోసం కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, వసతులు పరిశీలించారా, గదుల్లో సంపూర్ణ వెలుతురు, నిరంతర విద్యుత్, ఫ్యాన్లు, మంచినీరు, మరుగుదొడ్లు సదుపాయాలు, తదితర విషయాలను డిఇఒ పగడాలమ్మ, ఇతర అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా బాలురు 14,770, బాలికలు 14085, ప్రైవేటుగా 456 మంది, బాలురు 456 మంది, 264 మంది బాలికలు మొత్తం 29,575 మంది పరీక్షలు రాస్తున్నారని అన్నారు. వీరందరికీ ఎట్టి పరిస్థితుల్లో నేలపై కాకుండా డెస్కులపై మాత్రమే రాసే విధంగా పూర్తి ఏర్పాట్లు చేయాలని చెప్పారు. టోల్ ఫ్రీ నెంబర్లను, హెల్ప్ డెస్క్ వివరాలపై ఇప్పటి నుండే ప్రచారం కల్పించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ ప్రాథమిక ఆరోగ్య కిట్లు, వడ దెబ్బ, ఆందోళన వంటి అనారోగ్య పరిస్థితులు నివారించేందుకు వైద్యులు, పారా మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచేలా చూడాలని సూచించారు. ఇంకా ఏవైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే తక్షణమే apscpcr2018@gmail.com దృష్టికి తెస్తే రాష్ట్ర బాలలహక్కుల పరిరక్షణ కమిషన్ ఆయా జిల్లాల ఉన్నతాధికారులను అప్రమత్తం చేయనున్నామని అన్నారు. రాష్ట్రంలో విద్యార్థుల హక్కులకు ఎక్కడా విఘాతం కలగకుండా ప్రణాళికాయుతంగా అధికారులను సమన్వయ పరుస్తూ అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. జిల్లా విద్యాశాఖాధికారి గార పగడాలమ్మ మాట్లాడుతూ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం ఆదేశాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని ఏ ఒక్క విద్యార్థీ ఇబ్బంది ఎదుర్కోకుండా జిల్లాలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి కె.వి.రమణ, విద్యాశాఖ ఎసి లియాఖత్ అలీఖాన్, ధర్మాన సీతారాములు, ఇతర శాఖల అధికారు2లు పాల్గొన్నారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ — స్వాధీనత ప్రకటన

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032
జోనల్ కార్యాలయం : సరస్వతీ కాంప్లెక్స్ 1వ అంతస్తు, ఎస్.వి.సి.థియేటర్ ప్రక్కన, రామలక్ష్మణ జంక్షన్, శ్రీకాకుళం.

మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది, ఎన్.సి.ఎల్.టి. బెంచ్-II, చెన్నై, తేది 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది. మరియు శ్రీరామ్‌ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొంది కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డు కంపెనీ అయి ఉన్నది మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032 వద్ద దీని రిజిస్టర్డు ఆఫీసు కలిగి, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్ ను నడుపుటకు ఆర్.బి.ఐ.వద్ద కూడా రిజిస్టరై ఉన్నది. సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 (సదరు చట్టం) లోని నిబంధనల క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3 లో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దీని అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ పట్టికలోని వివరాలుగల రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు.

రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించనందున రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8 తో చదువు కోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ తెలిపిన ఆస్తిని **22-02-2023** తేదీన స్వాధీన పర్చుకున్నారు.

ఋణగ్రస్తుని పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీస్ ప్రకారం బకాయిపడిన మొత్తం	ఋణగ్రహీతకు చెందిన స్థిరాస్థి వివరణ
1. శ్రీనివాసరావు కంచరావు, s/o రాజ గోపాలరావు కంచరావు, వయస్సు సుమారు : 40 సంవత్సరాలు, ఇంటి నెం.9-1-235/13, రెడ్డి క్వార్టర్స్ ఆమదాలవలస గ్రామం & మండలం, శ్రీకాకుళం జిల్లా, ఫోన్ నెం. 8187054999. 2. ధనలక్ష్మి కంచరావు, W/o శ్రీనివాసరావు కంచరావు, వయస్సు సుమారు : 37 సంవత్సరాలు, ఇంటి నెం. 9-1-207, సర్వే నెం. : 130/13 పార్ట్, రైల్వే స్టేషన్ దగ్గర, కృష్ణాపురం, ఆమదాలవలస, శ్రీకాకుళం. ఫోన్ నెం. 9494519394. 3. కిరణ్ కుమార్ బగాలి, s/o బారికయ్య, వయస్సు సుమారు : 30 సంవత్సరాలు, కోటబొమ్మాళి మండలం, వింజమపాడు, హరిచంద్రపురం, శ్రీకాకుళం జిల్లా, ఫోన్ నెం. 7893761562. 4. కంచరావు లక్ష్మి W/o రాజ గోపాలరావు కంచరావు, వయస్సు సుమారు : 69 సంవత్సరాలు, ఇంటి నెం.9-1-235/13, రెడ్డి క్వార్టర్స్ ఆమదాలవలస గ్రామం & మండలం, శ్రీకాకుళం జిల్లా,ఫోన్ నెం. 7032521632.	రూ.3172054/- (రూ. ముప్పై ఒక లక్ష డెబ్బై రెండు వేల యాభై నాలుగు రూపాయలు మాత్రమే) ఋణ ఖాతా నెం. SRKLMTF1806280001 సూచన కింద డిమాండ్ నోటీసు తేదీ: 21.10.2022	**(డాక్యుమెంట్ నం. 1564/2002 ప్రకారం కింద ఉన్న ఆస్తి)** శ్రీకాకుళం జిల్లా, ఆముదాలవలస మండలం, ఆముదాలవలస ఉపజిల్లా, ఆముదాలవలస మున్సిపాలిటీ, కృష్ణాపురం గ్రామ లెక్కదాఖలలోగల సర్వే నెం.130/13 భాగం, 9వ వార్డు, ఇంటినెం.9-1-207 సమీపంలోని చంద్రయ్య పేట రహదారికి దక్షిణం వైపు, తూర్పు నుండి పడమర 29.6 అడుగులు లేదా 8.84 మీటర్లు మరియు ఉత్తరం నుండి దక్షిణం 59.6 అడుగులు లేదా 17.99 మీటర్లు మొత్తం 190.11 చ. గజాలు లేదా 159.69 చ.మీ. 28×59×1652 చ॥అ॥ డో.నెం.9-1-235/13 గల ఆర్.సి.సి. భవనంతో పాటు స్థలం యొక్క మీటర్లు, అసెస్‌మెంట్ నం.1082007965 దీని ద్వారా పరిమితం చేయబడిన హద్దులు : తూర్పు : విక్రేత యొక్క మిగిలిన స్థలం, దక్షిణం : పైడి కమలమ్మ స్థలం, పడమర : ఆస్తిని దూసిన పార్వతికి అమ్మారు, ఉత్తరం : ఉమ్మడి రహదారి

సాధారణ ప్రజానీకం అంతటికి ఈ నోటీసు ద్వారా కూడా హెచ్చరిక చేయునది ఏమనగా, ఇందులో పైన తెలిపిన స్థిరాస్తిపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి చట్టబద్ధమైన స్వాధీనతను కలిగియున్నారు. మరియు ఈ నోటీసు అందిన తరువాత ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ముందస్తు లిఖితపూర్వ సమ్మతి లేకుండా, ఈ నోటీసులో పైన తెలిపిన ఏదైనా సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరేవిధంగాను బదిలీ చేయరాదు, లావాదేవీలు జరుపరాదు / అన్యాక్రాంతములు చేయరాదు.

తేది : 22-02-2023 ప్రదేశం : శ్రీకాకుళం | సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ — స్వాధీనత ప్రకటన

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032
జోనల్ కార్యాలయం : సరస్వతీ కాంప్లెక్స్ 1వ అంతస్తు, ఎస్.వి.సి.థియేటర్ ప్రక్కన, రామలక్ష్మణ జంక్షన్, శ్రీకాకుళం.

మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది, ఎన్.సి.ఎల్.టి. బెంచ్-II, చెన్నై, తేది 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది. మరియు శ్రీరామ్‌ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొంది కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డు కంపెనీ అయి ఉన్నది మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032 వద్ద దీని రిజిస్టర్డు ఆఫీసు కలిగి, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్ ను నడుపుటకు ఆర్.బి.ఐ.వద్ద కూడా రిజిస్టరై ఉన్నది. సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 (సదరు చట్టం) లోని నిబంధనల క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3 లో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దీని అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ పట్టికలోని వివరాలుగల రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు.

రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించనందున రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8 తో చదువు కోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ తెలిపిన ఆస్తిని **21-02-2023** తేదీన స్వాధీన పర్చుకున్నారు.

ఋణగ్రస్తుని పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీస్ ప్రకారం బకాయిపడిన మొత్తం	ఋణగ్రహీతకు చెందిన స్థిరాస్థి వివరణ
1. సుస్మిత శిల్లా, W/o రమేష్ శిల్లా, వయస్సు సుమారు : 48 (పార్టీ మరణించింది 21.02.2021), ఇంటి నెం: 8-3-170, మెయిన్ రోడ్, ఆమదాలవలస పోస్ట్, శ్రీకాకుళం జిల్లా. ఫోన్ నెం. 9951463199. 2. పాపారావు లావేటి, వయస్సు సుమారు : 37 సంవత్సరాలు, ఇంటి నెం.11-3-60, కొనిమివలస గ్రామం & పోస్ట్, ఆమదాలవలస, శ్రీకాకుళం జిల్లా. ఫోన్ : 9603204544. 3. రమేష్ శిల్లా, s/o రామారావు, వయస్సు సుమారు : 56 సంవత్సరాలు, ఇంటి నెం. 8-3-170, మెయిన్ రోడ్, ఆమదాలవలస పోస్ట్, శ్రీకాకుళం జిల్లా. ఫోన్ నెం. 9010684524. 4. పవన్ శిల్లా, s/o రమేష్, వయస్సు : 25 సంవత్సరాలు, ఇంటి నెం.8-3-170, మెయిన్ రోడ్, ఆమదాలవలస పోస్ట్, శ్రీకాకుళం జిల్లా. ఫోన్: 9951463199. 5. సుమంత్ శిల్లా, s/o రమేష్, వయస్సు-23 సంవత్సరాలు, ఇంటి నెం.8-3-170, మెయిన్ రోడ్, ఆమదాలవలస పోస్ట్, శ్రీకాకుళం జిల్లా. సెల్ : 9951463199. (మరణించిన నెం.1 యొక్క 3 నుండి 5 వరకు చట్టపరమైన వారసులు మరియు వీరిలో నెం.3, 2వ హామీదారుగా ఇప్పటికే రికార్డులో ఉన్నారు.)	రూ.11802257/- (రూ. కోటి పద్దెనిమిది లక్షలు రెండు వేల రెండు వందల యాభై ఏడు మాత్రమే) ఋణ ఖాతా నెం. NSNPTTF1904230001 సూచన కింద డిమాండ్ నోటీసు తేదీ: 21.10.2022	**(డాక్యుమెంట్ నం. 1567/2003 ప్రకారం కింద ఉన్న ఆస్తి)** **ఐటమ్ నెం.01:** శ్రీకాకుళం జిల్లా, ఆముదాలవలస ఉపజిల్లా, ఆముదాలవలస మండలం, ఆముదాలసవలస మున్సిపాలిటీ ప్రాంతం, అక్కివలస గ్రామం లెక్క దాఖలా, పట్టా నెం.205, సర్వే నెం.269/6 మొత్తం విస్తీర్ణంలో 0.40 సెంట్ల ఎకర. 0.13 సెంట్లు లేదా 629.2 చదరపు గజాల ఖాళీ స్థలంకు సరిహద్దులు. **తూర్పు**: రెడ్డి రామకృష్ణ నుండి కొనుగోలు చేసిన ఆస్తి, **దక్షిణం**: ఎమ్.అప్పారావు విక్రయించిన ఆస్తి కొంత వరకు మరియు భూమి కొంత వరకు, **పడమర**: రెడ్డి రామమూర్తి యొక్క మెట్టు భూమి, **ఉత్తరం**: పి. అప్పారావు యొక్క మెట్టు భూమి. **(డాక్యుమెంట్ నం.1568/2003 ప్రకారం కింద ఉన్న ఆస్తి)** **ఐటమ్ నెం.02:** శ్రీకాకుళం జిల్లా, ఆముదాలవలస ఉపజిల్లా, ఆముదాలవలస మండలం, ఆముదాలసవలస మున్సిపాలిటీ ప్రాంతం, అక్కివలస గ్రామం లెక్క దాఖలా, పట్టా నెం.205, సర్వే నెం.269/6 మొత్తం విస్తీర్ణంలో య.0.40 సెంట్ల య. 0.14 సెంట్లు లేదా 677.6 చదరపు గజాల ఖాళీ స్థలంకు సరిహద్దులు.**తూర్పు**: అమ్మినవారి మెట్టు భూమి, **దక్షిణం**: అమ్మినవారి మెట్టుభూమి **పడమర**: రెడ్డి లక్ష్మీ నారాయణ నుండి కొనుగోలు చేసిన ఆస్తి, **ఉత్తరం**: పి. అప్పారావు తాలూకా మెట్టు భూమి **(డాక్యుమెంట్ నం.219/2004 ప్రకారం కింద ఉన్న ఆస్తి)** **ఐటమ్ నెం.03:** శ్రీకాకుళం జిల్లా, ఆముదాలవలస ఉపజిల్లా, ఆముదాలవలస మండలం, ఆముదాలసవలస మున్సిపాలిటీ ప్రాంతం, అక్కివలస గ్రామ ఖాతాలు, పట్టా నెం.330, ఎస్.నెం.269/10 విస్తీర్ణంలో య. 0.10 సెంట్లు లేదా 484 చదరపు గజాల ఖాళీ స్థలం. సరిహద్దులు: **తూర్పు**: అమ్మేవారి భూమి, **దక్షిణం**: ఎల్.రాజారావు తాలూకా మెట్టు భూమి, **పడమర**: ఎల్. కరువువాడు తాలూకా మెట్టు భూమి, **ఉత్తరం**: పి.అప్పారావు తాలూకా మెట్టు భూమి. **(డాక్యుమెంట్ నం.220/2004 ప్రకారం కింద ఉన్న ఆస్తి)** **ఐటమ్ నెం.04:** శ్రీకాకుళం జిల్లా, ఆముదాలవలస ఉపజిల్లా, ఆముదాలవలస మండలం, ఆముదాలసవలస మున్సిపాలిటీ ప్రాంతం, అక్కివలస గ్రామ ఖాతాలు, పట్టా నెం.67, సర్వే నం.269/8 మొత్తం విస్తీర్ణంలో 0.14 సెంట్ల విస్తీర్ణంలో కొంతమేర విస్తీర్ణం య.0.09 సెంట్లు లేదా 435.6 చదరపు గజాల ఖాళీ స్థలం సరిహద్దులుగా ఉంది: **తూర్పు**: నీరు పారే బట్టి, **దక్షిణం**: శిల్లా సుస్మిత తాలూకా మెట్టు భూమి, **పడమర**: పి. అప్పారావు తాలూకా మెట్టు భూమి, **ఉత్తరం**: అదే సర్వే నెంబర్‌లో గల మిగిలిన భూమి.

సాధారణ ప్రజానీకం అంతటికి ఈ నోటీసు ద్వారా కూడా హెచ్చరిక చేయునది ఏమనగా, ఇందులో పైన తెలిపిన స్థిరాస్తిపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి చట్టబద్ధమైన స్వాధీనతను కలిగియున్నారు. మరియు ఈ నోటీసు అందిన తరువాత ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ముందస్తు లిఖితపూర్వ సమ్మతి లేకుండా, ఈ నోటీసులో పైన తెలిపిన ఏదైనా సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరేవిధంగాను బదిలీ చేయరాదు, లావాదేవీలు జరుపరాదు / అన్యాక్రాంతములు చేయరాదు.

తేది : 21-02-2023 ప్రదేశం : శ్రీకాకుళం | సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

అచ్చెన్నాయుడుతో గ్రామస్తులు

భావనపాడుకు బస్సు సౌకర్యం కల్పించాలి

ప్రజాశక్తి - నౌపడ

సంతబొమ్మాళి మండలం శివారు గ్రామం భావనపాడు నుంచి మర్రిపాడు, నౌపడ, పాత టెక్కలి, పూండి వెళ్తున్న విద్యార్థుల కోసం ఉదయం, సాయంత్రం సమయాల్లో బస్సు సౌకర్యం కల్పించాలని యువకులు కోరారు. ఈ మేరకు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, టెక్కలి ఎమ్మెల్యే అచ్చెన్నాయుడును నిమ్మాడలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. విద్యార్థులు పడుతున్న కష్టాలను వివరించారు. గ్రామం నుంచి పదుల సంఖ్యలో విద్యార్థులు ఆటోల్లో వెళ్తుండడంతో అదనపు భారమవుతుందని తెలియజేశారు. వెంటనే అచ్చెన్న ఫోన్‌లో టెక్కలి డిపో మేనేజర్‌తో మాట్లాడారు. ఆయనను కలిసిన వారిలో గ్రామ పిల్ల అడ్డ రాజేష్, కోడ రాము, అడ్డ రాము, కె.సత్యం, ఎం.అప్పలకొండ ఉన్నారు.

మాట్లాడుతున్న గణపతి

ఆత్మవిశ్వాసమే ఆయుధం

ప్రజాశక్తి - కవిటి

విద్యార్థులు ఆత్మవిశ్వాసమనే ఆయుధాన్ని ఉపయోగించి విజయతీరాలకు చేరాలని వ్యక్తిత్వ వికాస ఉపన్యాసకుడు రాంబుడ్డి గణపతి సూచించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వ్యక్తిత్వ వికాసం, పోటీ పరీక్షలపై శనివారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రులు, గురువులనే ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. తమని చిన్నప్పటినుంచి పెంచి, పోషించి, నిరంతరం తమ ఎదుగుదలకు పాటు పడే తల్లిదండ్రులే తమకు నిజమైన హీరోలనే అన్నారు. విద్యార్థులు తమను పెంచేందుకు ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్న తల్లిదండ్రులనే ఉదాహరణగా తీసుకుంటే కేవలం పరీక్షలు అనే చిన్న అడ్డంకిని అవలీలగా అధిగమిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే ఎటువంటి పరీక్షలనైనా సులువుగా ఎదుర్కొవచ్చని సూచించారు. ఎప్పటికప్పుడు గురువుల వద్ద తమ సందేహాలను నివృత్తి చేసుకుని, నిరంతరం తమను తాము మానసికంగా ప్రశాంతంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం గణపతిని కళాశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పేడాడ రాజేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ పిఒ జె.పాపారావు, అధ్యాపకులు జి.విష్ణుమూర్తి, పి.హరి, కె.ఉగాదినాయుడు, డి.అనుసూయ, కరుణశ్రీ, బి.రమేష్, ఆంగ్ల ఉపాధ్యాయుడు బాలక శ్రీను పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

కవిటి: మండలంలోని రాజపురం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఇఇ రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. చెట్ల కొమ్మలు కత్తిరింపులో భాగంగా 11 కెవి ఫీడర్‌లోని రాజపురం, తొత్తిడిపుట్టుగ, చండిపుట్టుగ, గొండ్యాలపుట్టుగ, ప్రగడపుట్టుగ, రామయ్యపుట్టుగ, కవిటి తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

పలాస : మండలంలోని బ్రాహ్మణతర్ల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తున్నామని విద్యుత్ శాఖ ఎఇ యోగి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సంబంధించిన పనులు చేపట్టడం ద్వారా బ్రాహ్మణతర్ల, లక్ష్మీపురం, గరుడఖండి, కిష్టుపురం, టెక్కలిపట్నం, కేదారిపురం తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని చెప్పారు. ఆయా ప్రాంతాల ప్రజలు విద్యుత్‌శాఖాధికారులకు సహకరించాలని కోరారు.

పాలబంద చెరువు గర్భం ఆక్రమణ!

ప్రజాశక్తి - ఆమదాలవలస

పట్టణ నడిబొడ్డున ఉన్న 12వ వార్డు పరిధిలోని పాలబంద చెరువు 5.26 సెంట్ల విస్తీర్ణం. ఆక్రమణలతో కుంచించుకుపోతుంది. అధికార పార్టీ నాయకుల కన్ను పడి బక్క చిక్కి శల్యమైపోతుంది. దీనిని సంరక్షించాల్సిన అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే సుమారు 50 సెంట్లు వరకు ఆక్రమణకు గురైనట్లు సమాచారం. అధికార పార్టీకి చెందిన ఓ మాజీ కౌన్సిలర్ మధ్యవర్తిగా లక్షల రూపాయలకు ఇతర వ్యక్తులకు స్థలాలను అమ్మకాలకు పెట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈయన గతంలోనూ పట్టణంలోని వర్తకులు, ఇతర వ్యక్తుల తగాదాలను సెటిల్‌మెంట్లు చేసి దందా నిర్వహించేవారని పలువురు గుర్తు చేస్తున్నారు. గతంలో రెవెన్యూ అధికారులు ఇక్కడ ప్రభుత్వానికి చెందిన భూమి అని రెవెన్యూ అధికారులు

చెరువు గర్భంలో నిర్మిస్తున్న పాకలు

బోర్డు పెట్టారు. దానిని ఆక్రమణదారులు వాటిని తొలగించి పాకలు వేయడానికి సంసిద్ధులైపోయారు. చిన్న బాస్ చెప్పారు మేము ఆచరిస్తున్నాం అంటూ అటు అధికారులను, ఇటు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ హాల్‌చల్ చేస్తున్నారు. పలుమార్లు స్పీకర్ తమ్మినేని సీతారాం అధికారుల సమీక్షలో చెరువులు ఎక్కడ ఆక్రమణకు గురికాకూడదని అధికారులతో ఒక కమిటీనీ ఏర్పాటు చేశారు. కానీ, నేటి వరకు కమిటీ ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. పేరుకే కమిటీలని, చేస్తున్న పని శూన్యమని పలువురు విమర్శిస్తున్నారు. చెరువు గర్భాలను ఆక్రమించకూడదని సుప్రీంకోర్టు తీర్పు ఉన్నా అటు అధికారులు, ఇటు పాలకులు పెడచెవిన పెట్టి ఆక్రమాలకు పూనుకోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఈ ఆక్రమణలను అడ్డుకోవాలని పట్టణ ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

తహశీల్దార వివరణ

తహశీల్దార్ ఎన్.గణపతిని ఇదే విషయమై వివరణ కోరగా, తాము ఎవరికీ ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. సిబ్బందిని పంపించి పరిశీలించి తొలగిస్తామని చెప్పారు. ఇటువంటి చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వైద్యుల సలహా లేకుండా మందులు వాడొద్దు

జిల్లా అదనపు సీనియర్ సివిల్ జడ్జి అనురాధ

ప్రజాశక్తి - సోంపేట

చిన్న చిన్న నొప్పులు, ఇతర అనారోగ్య సమస్యలకు వైద్యుల సలహా లేకుండా ఎటువంటి మందులు వాడకూడదని, దానివల్ల దుష్పరిణామాలు కలుగుతాయని జిల్లా అదనపు సీనియర్ సివిల్ జడ్జి అనురాధ అన్నారు. మండలంలోని బట్టిగల్లూరు పిహెచ్‌సి వద్ద మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యాన ఉచిత వైద్య శిబిరం, న్యాయ విజ్ఞాన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన శరీరంలో ఏ చిన్న మార్పు జరిగిన వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. కిడ్నీ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించినట్లయితే ప్రభుత్వం వారికి చేదోడుగా ఉంటుందన్నారు. డిఎంహెచ్ఒ బొడ్డేపల్లి మీనాక్షి మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరం ద్వారా 336 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సోంపేట అదనపు సివిల్ జడ్జి ఎ.రాము, వైద్యాధికారి హరి కిరణ్, ఎంపిడిఒ బి.వెంకటరమణ, సిఐ రవి ప్రసాద్, బారువ ఎస్ఐ సత్యనారాయణ పాల్గొన్నారు.

నందిగాం : మాట్లాడుతున్న జడ్జి హరిత

విద్యార్థులు లక్ష్యంతో ముందుకెళ్లాలి

నందిగాం: విద్యార్థులు కొత్త విషయాలపై అవగాహన పెంచుకుంటూ భవిష్యత్‌పై లక్ష్యంతో ముందుకెళ్లాలని టెక్కలి సీనియర్ సివిల్ జడ్జి టి.హరిత అన్నారు. మండలంలోని లఖిదాసుపురం, నర్సిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఆవరణలో హెచ్ఎంలు చిలుకు కృష్ణారావు, కె.హేమలత అధ్యక్షతన న్యాయసేవా సాధికారత ఆధ్వర్యాన శనివారం సదస్సులో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఒత్తిడిని జయించి సమయాన్ని సద్వినియోగం చేసుకున్నప్పుడే విజయాలను పొందుతారన్నారు. నందిగాం ఎస్ఐ మహ్మద్ అనిల్ అలీ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడకుండా విద్యపై దృష్టిసారించాలన్నారు. అంతకుముందు లఖిదాసుపురం విద్యార్థులు చేపట్టిన ఆలోచింపజేసే రూపకాలు పలువురిని ఆకట్టుకున్నాయి. సదస్సులో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సంజీవి ధర్మరాజు, నందిగాం, కాపుతెంబురు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వై.హరిబాబు, ఎం.రామారావు, సర్పంచ్ బొంగు అమ్ములమ్మ, మోహనరావు, విద్యా కమిటీ చైర్మన్ పిరియా ధర్మారావు, మాదిన కృష్ణారావు, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సోంపేట : మందులను పంపిణీ చేస్తున్న జడ్జి అనురాధ

ఉద్యోగులు ప్రభుత్వంలో భాగమే

ప్రభుత్వ సలహాదారు చంద్రశేఖరరెడ్డి

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఉద్యోగులను దూరం చేసుకునే ఉద్దేశం ముఖ్యమంత్రి జగన్ నేతృత్వంలోని ప్రభుత్వానికి లేదని, ఉద్యోగులు ప్రభుత్వంలో భాగమనేని ప్రభుత్వ సలహాదారు ఎన్.చంద్రశేఖరరెడ్డి స్పష్టం చేశారు. నగరంలోని ఎన్‌జిఒ హోమ్‌లో ఎన్‌జిఒ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అధ్యక్షతన శుక్రవారం రాత్రి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడు దశాబ్దాల పాటు ఎన్‌జిఒలో పనిచేశానని, ఉద్యోగుల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యలు త్వరలో పరిష్కరించేందుకుక ఋషి చేస్తానని తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయడంతో పాటు ఒక డిఎను విడుదల చేసేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉన్నట్టు తెలిపారు. విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకుడు సూర్యనారాయణ పూర్వ గవర్నర్‌ను కలవడం సరికాదన్నారు. ఎన్‌జిఒ

మాట్లాడుతున్న చంద్రశేఖరరెడ్డి

అసోసియేషన్ రాష్ట్ర సహాధ్యక్షుడు చౌదరి పురుషోత్తంనాయుడు మాట్లాడుతూ ఇహెచ్ఎస్, కాంట్రాక్టు రెగ్యులరైజేషన్, కారుణ్య నియామకాలు తదితర అంశాల్లో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. సమావేశంలో ఎన్‌జిఒ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి చల్లా శ్రీనివాసరావు, విశాఖ జిల్లా కార్యదర్శి రవిశంకర్, వాణిజ్య పన్నులశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాయి వేణుగోపాల్, కంఠ జయరావు, బడగల పూర్ణచంద్రరావు, టి.సోమేశ్వరరావు డి.శ్రీరాంకుమార్, రాధాకృష్ణ, బి.భాస్కర్‌ప్రసాద్, కె.రోజా కుమారి, బొత్స శ్రీనివాసరావు. బి.నవీన్ పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - కంచిలి

జై భీమ్ సేన జిల్లా శాఖ ఆధ్వర్యాన ఐదో తరగతి విద్యార్థులకు నవోదయ స్టడీ మెటీరియల్‌ను శనివారం అందజేశారు. మండలంలోని తలతంపరకు చెందిన సంస్థ కోశాధికారి మర్రిపాటి పూర్ణ, సభ్యులు లక్ష్మణమూర్తి విజయ భాస్కర్ల చేతులమీదుగా బోరివంక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వీటిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జై భీమ్ సేన తరపున నిరుపేద విద్యార్థులకు తోడ్పాటు అందిస్తామన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం త్రిలోచనా భీసాయి, ఉపాధ్యాయులు జగన్ పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేస్తున్న సభ్యులు

పరిశీలిస్తున్న అధికారులు

పాఠశాల భవనాలు పరిశీలన

'ప్రజాశక్తి' కథనానికి స్పందన

పొందూరు: మండలంలోని తాడివలస జెడ్‌పి ఉన్నత పాఠశాల భవనాలను ఎపిఇడబ్ల్యుఐడిసి అధికారులు శనివారం పరిశీలించారు. ఈ నెల 22న పెచ్చులూడుతున్నా పట్టించుకోరా అంటూ 'ప్రజాశక్తి'లో ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. పాఠశాల భవనంపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఇంజినీరింగ్ అధికారులను పరిశీలన కోసం పంపించారు. డిఇ డి.వి.ఎన్.మూర్తి ఆధ్వర్యాన అధికారులు పరిశీలించి శిథిలమైన పాఠశాల భవనాలలో తరగతులు నిర్వహించిడం శ్రేయస్కరం కాదని నిర్ధారించారు. భవనాల పరిస్థితిపై సమగ్ర శిక్షా అభియాన్ ఎపిసి ఆర్.జయప్రకాష్‌తో ఫోన్‌లో మాట్లాడారు. పాఠశాల భవనాలపై ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని డిఇ తెలిపారు. ప్రస్తుతం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్ఎంకు సూచించారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శ్రీనివాస్

ఇంటింటికీ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్సీ శ్రీనివాస్

ప్రజాశక్తి - కోటబొమ్మాళి

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ప్రవేశపెట్టి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేసేందుకు గృహసారథలు చేస్తాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కిష్టుపురం సచివాలయం పరిధిలో ఉన్న సర్పంచ్‌లతో, ఎంపిటిసిలో, వార్డు మెంబర్లతో, గృహసారథులతో, కన్వీనర్లతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లు,' టీసీలు, వార్డు మెంబర్లు, గృహసారదులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామంలో పర్యటించి వృద్ధులతో, యువతతో సిఎం పరిపాలన గురించి అడిగి తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు బాడాన మురళి, సచివాలయ కన్వీనర్ల ఇన్‌ఛార్జి గడ్డవలస నాగభూషణరావు, మండల పార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజు, మండల విప్ బొడ్డు అప్పన్న, మండల పరిషత్ ఉపాధ్యక్షులు దుక్క రోజ, బోయిన నాగేశ్వరరావు, సర్పంచ్ కాళ్ల సంజీవరావు పాల్గొన్నారు.

చంద్రబాబుకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

లక్ష్మీదేవి, మాజీ ఎమ్మెల్యే

సుదీర్ఘ కాలం పాటు రాజకీయ జీవితాన్ని కొనసాగించిన మాజీ సిఎం చంద్రబాబు ప్రజలకు ఎంతో దగ్గరయ్యారని, రాష్ట్ర ప్రయోజనాల కోసం నిరంతరం పనిచేస్తుంటారని మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి అన్నారు. అరసవల్లిలోని ఆమె స్వగృహంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజకవర్గం నుంచి 1978 ఫిబ్రవరి 27న శాసన సభ్యునిగా చట్టసభలో అడుగుపెట్టారని గుర్తుచేశారు. విద్యార్థి నాయకునిగా పనిచేసిన ఆయన రాజకీయాల్లో అడుగుపెట్టిన నాటి నుంచి ప్రజల కోసం ఆలోచించారన్నారు. రికార్డు స్థాయిలో 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించారన్నారు. ఎన్నో మైలు రాళ్లు దాటి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు.

ఎంసిఎంసి సభ్యునిగా జోగినాయుడు

శ్రీకాకుళం అర్బన్ : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మీడియా సర్టిఫికేషన్ మోనటరింగ్ కమిటీని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ శనివారం ప్రకటించారు. స్థానిక సంస్థలు ఎన్నికల సమగ్ర సమాచారాన్ని, పట్టభద్రుల ఎన్నికల సమాచారాన్ని ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేడంలో ఈ కమిటీ పనిచేస్తుంది. ఈ కమిటీలో ఏడుగురు సభ్యులను నియమించారు. జిల్లా నుంచి ఎన్నికల ప్రధాన అధికారి, కలెక్టర్, జెసి ఎం.నవీన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.రాజేశ్వరి, భారత క్షేత్ర ప్రచార విభాగం అధికారి తారకేశ్వరరావు, డిపిఆర్ఒ కె.బాల్మాన్‌సింగ్, అంబేద్కర్ విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగం నుంచి ఆర్.తిరుపతిరావు, జిల్లా దూరదర్శన్ ప్రతినిధి శాసపు జోగినాయుడు సభ్యులుగా వ్యవహరిస్తారు.

జాతీయస్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక

టెక్కలి : టెక్కలి శాప్ ఆథారిటీ ఆధ్వర్యాన హైదరాబాదులో ఈ నెల 25 నుంచి 27 వరకు నిర్వహించనున్న జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు టెక్కలి చెందిన క్రీడాకారులు ఎంపికయ్యారని కోచ్ నర్సిపురం శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. బాలుర విభాగంలో 38 కిలోల విభాగంలో పి.రాకేష్‌వర్మ, 34 కిలోల బాలికల విభాగంలో ఎస్.లిఖిత్‌లు ఎంపికయ్యారని తెలిపారు.

అత్యాచారాల నియంత్రణపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న పోలీస్ సిబ్బంది

ప్రజాశక్తి - సంతబొమ్మాళి

మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, నేరాలు నియంత్రణపై ఎస్‌పి జి.ఆర్.రాధిక ఆధ్వర్యాన పది మంది పోలీస్ సిబ్బందితో స్ఫూర్తి టీమ్‌గా ఏర్పాటు చేశారు. ఈ మేరకు మండలంలోని గెద్దలపాడు ప్రాథమికోన్నత, బోరుభద్ర వివేకానంద ప్రయివేటు పాఠశాలల ఆవరణలో అవగాహన, జగన్నాథపురం, బోరుభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఆవరణలో నాటిక ప్రదర్శన ద్వారా శనివారం అవగాహన కల్పించారు. అత్యాచారాల నియంత్రణపై శనివారం నాటిక ప్రదర్శించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ కె.మధుసూదనరావు, సర్పంచ్‌లు జోగి రాములమ్మ, బుస్కల లక్ష్మీకాంతం, లక్కివలస సర్పంచ్ శ్రీరంగం వీరాస్వామి, ఎంపిపిసి చింతల రాజులు, ప్రధానోపాధ్యాయులు టి.వి.రమణమూర్తి, బి.కంటయ్య, లోళ్ల సూర్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ వరలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగు సాహితీ బ్రహ్మోత్సవ కమిటీ ఆర్గనైజర్‌గా 'ఈ వేమన'

రణస్థలం : శ్రీశ్రీ కళా వేదిక, ఇంద్రాణి ఛారిటబుల్ ట్రస్టు సంయుక్తంగా తిరుపతి జిల్లా మహతి ఆడిటోరియంలో ఏప్రిల్ 9,10 తేదీల్లో 48 గంటల పాటు నిర్వహించనున్న ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవ కమిటీ ఆర్గనైజర్‌గా జిల్లాకు చెందిన కవి మహ్మద్ రఫీ (ఈవేమన) ఎంపికయ్యారు. ఈ మేరకు శ్రీశ్రీ కళావేదిక చైర్మన్, ప్రపంచ సాహిత్య సంస్కృతిక అకాడమీ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ఎంపిక చేశారు. కవితా నిలయం ప్రధాన కార్యదర్శి డాక్టర్ భోగెల ఉమామహేశ్వరరావు, సంపాదకులు శరత్‌బాబు, కవి కె.వి.రాజారావు హర్షం తెలిపారు.

మహ్మద్ రఫీ

నేడు సదస్సు

టెక్కలి : మండల యుటిఎఫ్‌శాఖ ఆధ్వర్యాన టెక్కలిలోని ఓ కళ్యాణ మండపంలో సదస్సు నిర్వహిస్తున్నామని అధ్యక్ష, కార్యదర్శులు దవళ లక్ష్మీనారాయణ, పొట్నూరు జగదీష్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం పది గంటలకు ప్రారంభం కానున్న సదస్సులో ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు, ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. సంక్షేమ రాజ్యం - పెన్షన్ విధానం అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెన్షనర్లు పాల్గొవాలని కోరారు.

రేషన్ బియ్యం అందించాలని వినతి

టెక్కలి: టెక్కలి పంచాయతీ పరిధి ఎన్‌టిఆర్ కాలనీ ఉన్న చౌక ధరల దుకాణ డీలర్ 2, 3 నెలలుగా రేషన్ బియ్యం ఇవ్వలేదని కార్డుదారులకు తెలిపారు. ఈ మేరకు సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డిని శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం సరఫరా చేసిన రేషన్ బియ్యాన్ని తమకు ఇవ్వకుండా ఈ ప్రాంతానికి చెందిన వైసిపి నాయకుని మద్దత్‌తో తన సొంతానికి వాడుకుంటున్నారని వివరించారు. లబ్ధిదారుల వద్ద నుంచి బియ్యం సరఫరా చేసినట్లు వేలిముద్రలు వేయించుకుని రశీదులు ఇచ్చి బియ్యం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని వాపోయారు. గత 2,3 నెలల నుంచి ఇదే పరిస్థితి ఉందని అన్నారు. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకుండాపోతుందని చెప్పారు. దీనిపై సబ్ కలెక్టర్ స్పందించి దర్యాప్తు చేపట్టా న్యాయం చేస్తానని బాధితులు వాపోయారు. ఆయనను కలిసిన వారిలో లింగరాజు చిట్టిబారికి, గోవిందరావు, నరేష్, షణ్ముఖరావు ఉన్నారు.

మందస : పరామర్శిస్తున్న గౌతు శివాజీ

పలువురి పరామర్శ

మందస : మండలంలోని డబారుకు చెందిన గుంట రమేష్ తండ్రి లోకనాథం, బంజరి యువరాజపురానికి చెందిన పసుపతి ఢిల్లీరావు తల్లి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి గౌతు శ్యాంసుందర శివాజీ మృతుల కుటుంబాలను శనివారం పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులకు అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు టిడిపి నాయకులు బావన దుర్యోధన, బమ్మిడి కర్రయ్య, కుప్పిలి వెంకటరావు, రట్టి లింగరాజు, ముడుముంచి నవీన్‌కుమార్, రాజాన మహేష్, మార్పు మాధవరావు, మార్పు విక్రమ్, సారి ఢిల్లీరావు, మాలతి మురళి, మంగళపాత్రో, కర్రి వాసు ఉన్నారు.

లావేరు : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు మండలంలోని పలు గ్రామాల్లో పలువురుని శనివారం పరామర్శించారు. అప్పాపురంలో టిడిపి కార్యకర్త బాసిన దాలిరాజు సోదరుడు, లక్ష్మీపురం పంచాయతీ నేతేరుకు చెందిన అలుపున అంతప్పుడు కుమార్తె, నక్కపేట చెందిన కార్యకర్త కొన్ని గోపి తండ్రి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న రామ్‌మల్లిక్‌నాయుడు పరామర్శించారు. ఈయన వెంట టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి సురేష్, పి.మధుబాబు, నియోజకవర్గ బిసిసెల్ అధ్యక్షుడు గొర్లె శ్రీనివాసరావు, కొన్ని హేమసుందర్, గంట్యాడ మహేష్, బాసి గోవిందరెడ్డి ఉన్నారు.

కురిగాం ఆస్పత్రి అభివృద్ధికి కృషి

కొత్తూరు: మండలంలోని కురిగాం ఆస్పత్రి అభివృద్ధికి కృషి చేస్తానని వైస్ ఎంపిపి, నియోజకవర్గ నాయకులు లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు అన్నారు. ఎంపిపి సవర సావిత్రి అధ్యక్షతన ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ఈ ఆస్పత్రి ప్రథమస్థానంలో నిలవడం ఆనందంగా ఉందన్నారు. నిరంతరం ఆస్పత్రిని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. రోగులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. సమావేశంలో వైద్యాధికారి శ్రీలక్ష్మి, సర్పంచ్ సేపేన అశోక్‌కుమార్, దిమిలి సర్పంచ్ ప్రతినిధి దారపు రామకృష్ణ, వైసిపి నాయకులు రేగేటి కన్నయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తులసీవరప్రసాదరావు

కొట్లాటలో ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి - పొందూరు

పాన్‌షాప్‌కి పడ్డ బాకీపై దుకాణం యజమానికి వేరే గ్రూపుకి మధ్య జరిగిన వాగ్వాదం కొట్లాటకు దారితీసింది. చివరకు దుకాణం యజమానికి చాకుతో దాడి చేయడంతో ఒకరికి తీవ్రగాయాలు కావడంతో పాటు మరో ఇద్దరికి పలు చోట్ల కత్తి గాయాలయ్యాయి. దీనిపై నూక శ్యామసుందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దుకాణం యజమాని చౌదరి అమ్మన్నాయుడు, అతని కుమారుడు మహేష్‌బాబులపై ఎస్ఐ లక్ష్మణరావు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు... స్థానిక పాత ఎస్‌బిఐ ఎదురుగా నిర్వహిస్తున్న అమ్మన్నాయుడుకి నూక శ్యామసుందర్ రూ.350 బాకీ ఉంది. దీనిపై వివాదం రావడంతో శుక్రవారం రాత్రి 3 గంటల తరువాత దుకాణానికి శ్యామసుందర్‌తో పాటు పి.రాము, పి.స్వాతికుమార్, బి.పక్షన్లు వెళ్లారు. దుకాణదారుడి కుమారుడు మహేష్‌కు, వీరికి వాగ్వాదం జరిగింది. ఈ సమయంలో శ్యామసుందర్‌తో పాటు పి.రాము, పి.స్వాతికుమార్. బి.పవన్‌లు వెళ్లారు. దుకాణదారుడి కుమారుడు మహేష్‌కి, వీరికి వాగ్వాదం జరిగింది. ఈ సమయంలో ఇంట్లో ఉన్న అమ్మన్నాయుడు రావడంతో ఇరు గ్రూపుల మధ్య కొట్లాట జరిగింది. దీంతో అమ్మన్నాయుడు కత్తితో దాడిచేయడంతో శ్యామసుందర్, పవన్‌లకు గాయాలయ్యాయి. అక్కడే ఉన్న పేడాడ శ్యామలరావు అడ్డుకోవడానికి ప్రయత్నించే సమయంలో కత్తి అతని పొట్టలో దిగింది. దీంతో తీవ్రగాయాలు కావడంతో ముగ్గిరినీ పొందూరు పిహెచ్‌సికి, అక్కడి నుంచి 108లో జిల్లా సర్వజనాస్పత్రికి తరలించారు. ఉన్న బాకీని అడిగినందుకు రాత్రివేళ ఇంటికి వచ్చి తమపై తీవ్రంగా దాడిచేశారని, ఆత్మరక్షణ కోసమే అడ్డుకున్నామని అమ్మన్నాయుడు పోలీసులకు తెలిపాడు.

ఆమదాలవలస : గాయపడిన సూర్యతేజ

రైలు నుంచి జారిపడి వ్యక్తికి...

ఆమదాలవలస : శ్రీకాకుళం రోడ్డు రైల్వే స్టేషన్‌లోని మూడో నంబరు ప్లాట్‌ఫారంపై కదులుతున్న సూపర్ ఫాస్ట్ రైలు నుంచి దిగుతూ ఓ వ్యక్తి జారిపడి తీవ్ర గాయాలపాలయ్యాడు. వివరాల్లోకి వెళ్తే... పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ మండలం వెలగవాడకు చెందిన బి.సూర్యతేజ తణుకులో ఉన్న తన చిన్నాన్న దగ్గరికి వెళ్లేందుకు ప్లాట్‌ఫారంపై సిద్ధంగా ఉన్నారు. ఆ సమయంలో రైలు రావడంతో ఇది విశాఖ ఎక్స్‌ప్రెస్ అనుకుని సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఎక్కేశాడు. రైలు లోపలికి వెళ్లాక వేరే రైలు ఎక్కినట్లు గుర్తించి కదులుతున్న రైలు నుంచి దిగబోయాడు. ఈ సమయంలో కాలు జారి కిందకు పడిపోవడంతో గాయపడ్డాడు. తల, చెవి నుంచి రక్తం వచ్చి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. దీంతో జిఆర్‌పి మహిళా పోలీస్ ఉమ అక్కడకు చేరుకొని సపర్యలు చేశారు. అనంతరం 108లో సిబ్బంది ప్రథమ చికిత్స నిర్వహించి జిల్లా సర్వజనాస్పత్రికి రిఫర్ చేశారు. ఓ వ్యక్తి తీవ్ర గాయాలపాలై చాలాసేపు స్టేషన్‌లోనే చావు, బతుకుల మధ్య కొట్టాడుతుండడం పలువురిని కలచివేసింది.

మద్యం స్వాధీనం

మెళియాపుట్టి : మండలంలోని చెక్‌పోస్టు వద్ద అక్రమంగా తరలిస్తున్న 59 ఒడిశా మద్యం బాటిళ్లను శనివారం పట్టుకున్నామని ఎక్సైజ్ అధికారి అనిల్‌కుమార్ తెలిపారు. రెండు ద్విచక్ర వాహనాలపై తరలిస్తున్న నలుగురు వ్యక్తులు అక్రమంగా తరలిస్తున్నారని అన్నారు. సమాచారం రావడంతో దాడులు నిర్వహించామన్నారు. వారి వద్ద నుంచి మద్యం బాటిళ్లు, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

'ఆటోమోటివ్' కంపెనీకి

'ఫోరం' భారీ జరిమానా

ప్రజాశక్తి - శ్రీకాకుళం లీగల్

ఆటోమోటివ్ మ్యానుఫ్యాక్చర్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీపై వినియోగదారుల ఫోరం కమిషన్ రఘుపాత్రను చిరంజీవి శనివారం భారీ జరిమానా విధించారు. కేసు పూర్వపరాలను పరిశీలిస్తే... పలాసకు చెందిన సైనా వల్లభరావు ఆటోమోటివ్ మ్యానుఫ్యాక్చర్ ద్వారా మహేంద్ర వెరిటో కారును 2015లో కొనుగోలు చేశారు. ఇంతలో తన కారు కీ ఎక్కడో పడిపోయింది. ఆథరైజ్డ్ సర్వీస్ సెంటర్‌కు వెళ్లి కొత్త కీను మార్చమని కోరుతూ కారును షోరూమ్‌కు అప్పగించాడు. కారు, కీ వినియోగదారుడికి ఇవ్వడకుండా చాలా కాలం ఉంచేశారు. అనేక పర్యాయాలు ఆయన తన కారును తిరిగి ఇమ్మని అడుగుతుండేవాడు. ఎప్పటికీ ఇవ్వకపోవడంతో 2016లో వినియోగదారుల ఫోరంను ఆశ్రయించాడు. వాదోపవాదాలు విన్న తర్వాత కోర్టు వినియోగదారుడికి కారుతో పాటు రూ.లక్ష చెల్లించాలని సంబంధిత కంపెనీకి ఆదేశించింది. అలాగే రూ.15 వేలు కోర్టు ఖర్చులు చెల్లించాలని తీర్పును వెలువరించారు. ఈ కేసు ఫిర్యాదు దారి తరపున దుంపల రమణారావు వాదించారు.

బీమా చెక్కును అందజేస్తున్న విమల

విశాఖ డెయిరీ తోడ్పాటు

ప్రజాశక్తి- కంచిలి

మండలంలోని పెద్దశ్రీరాంపురానికి చెందిన పాడి రైతు కుటుంబాలకు విశాఖ డెయిరీ తరపున శనివారం ఎంపిటిసి మాదిన విమల బీమా సొమ్ము చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామానికి చెందిన పాడి రైతులు రంగమ్మ, ఎం.ఈశ్వ రమ్మ ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాలకు రూ.30 వేలు చొప్పున బీమా సొమ్ము అందజేశామన్నారు. పాడి రైతులకు విశాఖ డెయిరీ ద్వారా తోడ్పాటు అందిస్తామని సూపర్‌వైజర్ ఈశ్వరరావు తెలిపారు. మాజీ సర్పంచ్ మాదిన రామారావు, మాదిన ప్రదీప్, రైతులు రంగారావు, సంజీవరావు, లజపతిరావు, శంకర్రావు, హరి, కామేష్, ప్రకాష్ పాల్గొన్నారు.

అన్వేష్‌ను సన్మానిస్తున్న క్రైస్తవులు

అన్వేష్‌కు సన్మానం

ఇచ్ఛాపురం : జిల్లా వైసిపి క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన ప్రత్తి అన్వేష్‌కు ఇచ్ఛాపు రం, కవిటి మండలాల పాస్టర్ ఫెల్లో షిప్ సభ్యులూ శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా పాస్టర్ సంఘం అధ్యక్షులు ఎల్లయ్య మాట్లాడుతూ జిల్లాలో క్రిస్టియన్ అభివృద్ధికి అన్వేష్ కృషి చేయాలని కోరారు. యువకుడు, ఉత్సాహవంతుడు అన్వేష్‌కు జిల్లాస్థాయిలో పదవి ఇవ్వడం హర్షణీయమన్నారు. క్రైస్తవ సెల్ రాష్ట్ర అధ్యక్షుల ఎం.జాన్సన్, జిల్లా పాస్టర్ ఫెలో షిప్ అధ్యక్షు లు కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎ.సుందరరాజ్, బిమ్మో బెహరా పాల్గొన్నారు.

కోడిని పంపిణీ చేస్తున్న ప్రసాదరావు

పెరటి కోళ్ల పంపిణీ

ఇచ్ఛాపురం : మహిళా స్వయం శక్తి సంఘ సభ్యులకు జీవనోపాధుల పెంపుదల, ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేసే కార్యక్రమంలో భాగంగా పెరటి కోళ్లను పంపిణీ చేశామని ఎపిఎం ప్రసాదరావు తెలిపారు. ఈ మేరకు 40 యూనిట్లు కోళ్ల యూనిట్‌కి ఒక్కటింటికి 11 చొప్పున రూ.3,970 వీటితో, 25 కేజీలు కోళ్లను లబ్ధిదారులకు శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిసిలు ఎ.రామకృష్ణ, డి.మోహనరావు, అకౌంటెంట్ కె.మోహని, కంప్యూటర్ ఆపరేటర్ విష్ణుబాబు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రం పరిశీలన

సోంపేట: సోంపేట పట్టణంలోని ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రమైన బాలుర ఉన్నత పాఠశాలను శనివారం కాశీబుగ్గ డిఎస్‌పి శివరామిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో తరగతి గదులు పోలింగ్ అవసరమైన సౌకర్యాలు ఉన్నాయా? లేవా? అన్న అంశాన్ని పరిశీలించారు. ఈయనతో పాటు సోంపేట సిఐ రవి ప్రసాద్, ఎస్ఐ బాలరాజు ఉన్నారు.

ఫ్లెక్సీల తొలగింపు

జి.సిగడాం : ఎమ్మెల్సీ ఎన్నికల నియమావళి అమల్లో భాగంగా అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు బ్యానర్లను, గోడపత్రికలను, ఫ్లెక్సీలను తహశీల్దార్ పి.వేణుగోపాలరావు ఆధ్వర్యాన శనివారం తొలగించారు. దీంతో కార్యదర్శులు, విఆర్ఒలు జి.సిగడాంలోని పలు కూడళ్లలో వాటిని తొలగించారు.

పక్కాగా సంఘాల బుక్ కీపింగ్

ఎపిఎం కూర్మారావు

మాట్లాడుతున్న ఎపిఎం కూర్మారావు

ప్రజాశక్తి- ఆమదాలవలస

మహిళా స్వయం శక్తి సంఘాల బుక్ కీపింగ్ పక్కాగా సభ్యులందరికీ అర్థమయ్యేటట్లు ఉండాలని వైఎస్ఆర్ క్రాంతి పథం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. మండలంలోని తోటాడలో సంఘ సభ్యులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంఘాలన్నీ విధిగా పంచసూత్రాలు పాటించాలన్నారు. అవి పాటించినప్పుడే మహిళలు స్వయం సమృద్ధి సాధించగలుగుతారని పేర్కొన్నారు. ప్రతి స్వయం శక్తి సంఘం నెలవారి సమావేశాలు నిర్వహించాలన్నారు. సమావేశంలోనే పొదుపు, అప్పులు ఆర్థిక లావాదేవీలను అందరి సమక్షంలో నిర్వహించాలని సూచించారు. సంఘ సభ్యుల ఆదాయాభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన నిధులను సమకూర్చుకోవడానికి, మైక్రో క్రెడిట్ ప్లాన్ తయారు చేసుకొని అవసరమైన రుణాలు పొందాలన్నారు. ప్రతి అంశాన్నీ సంఘ సభ్యులు తీసుకున్న నిర్ణయాన్ని తీర్మానం పుస్తకంలో వెంటనే రాసి సభ్యులందరూ ఆమోదించి పుస్తకాల్లో నమోదు చేయించుకోవాలని తెలిపారు. సభ్యురాలు తీసుకున్న ప్రతి అప్పునూ ఒక రూపాయి వడ్డీతో తిరిగి సంఘానికి రీపేమెంట్ అయ్యేటట్లు చూడాల్సిన బాధ్యత సంఘ సభ్యులందరిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ కో-ఆర్డినేటర్ రమణ, విఒఎలు స్వప్న, రాజేశ్వరి, ఆడిట్ సిఆర్‌పిలు పాల్గొన్నారు.

పాడిపై ప్రత్యేక శ్రద్ధ

ప్రజాశక్తి- కవిటి

పాడి పరిశ్రమపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని టెక్కలి డివిజన్ ఉపసంచాలకులు డాక్టర్ వి.జయరాజ్ అన్నారు. మండలంలోని తలగానపుట్టుగలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ శిరీష ఆధ్వర్యాన పశు విజ్ఞాన బడి కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోషక విలువలు కలిగిన దాణాతో పశువుల్లో పాల దిగుబడి బాగుంటుందని తెలిపారు. దీని కోసం 60 శాతం రాయితీతో పశువులకు సంపూర్ణ మిశ్రమ దాణా అందిస్తున్నట్టు స్పష్టం చేశారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పాల దిగుబడి పెంచుకోవాలని సూచించారు. పాడి రైతులకు ఎన్ఎవిసి ద్వారా సంచార పశుఅంబులెన్స్ ద్వారా మారుమూల ప్రాంతాలకు పూర్తిస్థాయిలో వైద్యం అందిస్తున్నట్టు తెలిపారు. త్వరలోనే జిల్లాలో అమూల్ ద్వారా కొనుగోలు చేయనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్లు కిరణ్‌కుమార్, చైతన్యకుమార్, ఎంఎవిసి డాక్టర్ సుజాత, పారా సిబ్బంది, సచివాలయం ఎఎంఎస్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీడీ జయరాజ్

ఇళ్ల నిర్మాణ సమస్యలు తెలియజేయాలి

లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపిడిఒ ఫణీంద్రకుమార్

కోటబొమ్మాళి: జగనన్న కాలనీల్లో ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు సమస్యలు ఉంటే తమకు తెలియజేయాలని ఎంపిడిఒ కె.ఫణీంద్రకుమార్ సూచించారు. మండలంలోని కురుడు పంచాయతీ చౌదరికొత్తూరులో ఉన్న జగనన్న కాలనీలను శనివారం పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడారు. ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఎవ్వరి నుంచి ఏదైన సమస్య ఉన్న తమకు తెలియజేయాలన్నారు. జగనన్న కాలనీల్లో రోడ్లు, విద్యుత్, తాగునీటి సదుపాయం కల్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని చెప్పారు. కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ రెడ్డి పాపినాయుడు, విద్యుత్‌శాఖ ఎఇ సురేష్, పిఆర్ ఎఇ లతశ్రీ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ కావ్య, సర్పంచ్ ప్రతినిధి గొద్దు చిరంజీవి, కార్యదర్శి రామకృష్ణ పాల్గొన్నారు.

జామి జాతర ఏర్పాట్లు పరిశీలన

పలాస: పలాస ఎల్లమ్మ గుడి వద్ద మార్చి ఒకటి నుంచి జామి జాతర నిర్వహిస్తున్నారు. ఈ ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ టి.రాజగోపాల్, కాశీబుగ్గ సిఐ శ్రీనివాసరావు శనివారం పరిశీలించారు. ఆలయ పరిసరాల్లో పారిశు ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సిబ్బందికి ఆదేశించారు. యాత్రికులు వచ్చే, వెళ్లే దారి వేర్వేరుగా ఉండేల విధంగా చర్యలు చేపట్టాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. వీరితో పాటు గోన మన్మథ, ఎస్.ఆనందరావు, కమిటీ సభ్యులు ఉన్నారు.

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి- కవిటి

ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న ప్రతి వాహనాన్నీ క్షుణ్ణంగా తనిఖీ చేయాలని కాశీబుగ్గ డిఎస్‌పి శివరామిరెడ్డి సూచించారు. మండలంలోని కొజ్జిరి జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన ఎలక్షన్ చెక్ పోస్టును శనివారం పరిశీలించారు. అనంతరం సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్నీ పక్కాగా తనిఖీ చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారిపైనే కాకుండా గ్రామాల్లో ప్రయాణిస్తున్న వాహనాలను తనిఖీ చేయాలన్నారు. ఈ తనిఖీలో ఎస్ఐ కె.రాము పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమా అందజేత

వజ్రపుకొత్తూరు: మండలంలోని అక్కుపల్లికి చెందిన మెరుపల్లి ధనలక్ష్మ కిడ్నీ సంబంధిత వ్యాధితో ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబానికి వైఎస్ఆర్ బీమా పథకం కింద తక్షణ సహాయంగా రూ.10 వేలు మంజూరయ్యాయి. ఈ మేరకుఉప సర్పంచ్ కోడ సోమేశ్వరరావు చేతుల మీదుగా మృతురాలి కుమారుడు వంశికి శనివారంఅందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబానికి వైఎస్ఆర్ బీమా ఆసరాగా ఉంటుందన్నారు. లబ్ధిదారులు వైఎస్ఆర్ బీమాను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బీమా అందజేస్తున్న సోమేశ్వరరావు

కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మడ్డు శాంతమూర్తి, మడ్డు లక్ష్మీనారాయణ, ఎం.లుత్య, వెల్ఫేర్ అసిస్టెంట్ అప్పన్న, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇమ్యునైజేషన్ డ్రైవ్ విజయవంతం

పోలాకి : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 14 సచివాలయాల్లో శనివారం నిర్వహించిన స్పెషల్ ఇమ్యునైజేషన్ డ్రైవర్ విజయవంతమైందని వైద్యాధికారి డాక్టర్ శ్రీనాథ్ విజయకుమార్ అన్నారు. ఆరోగ్య విస్తరణ అధికారి డాక్టర్ నల్లి రవికుమార్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పోలాకి పరిధిలోని వివిధ సచివాలయాల్లో ప్రత్యేక కార్యక్రమం చేపట్టి డ్రాప్ అవుట్, మిస్డ్, లెఫ్ట్ ఓవర్, గర్భిణులను, పిల్లలను గుర్తించామన్నారు. వారిని ఏడు ప్రాణాంతక వ్యాధులు రాకుండా ఇమ్యునైజేషన్ వేయించామన్నారు. 65 గ్రామాల పరిధిలోని తప్పిపోయిన 35 మంది పిల్లలందరికీ ఇమ్యునైజేషన్ చేశామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీదివ్, పిహెచ్ఎన్ ఈశ్వరమ్మ, ఆరోగ్య పర్యవేక్షకులు రత్నం, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటర్లకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు

సరోజని

మెళియాపుట్టి : ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల సంబంధించి ఓటర్లకు పోలింగ్ కేంద్రం వద్ద ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తహశీల్దార్ పి.సరోజని తెలిపారు. ఈ మేరకు శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చేంతవరకు కోడ్ అమలులో ఉంటుందన్నారు.

రేపు వాహనాల వేలం

పోలాకి : ఈ నెల 27న రెండు ద్విచక్ర వాహనాలను వేలం వేస్తున్నట్లు ఎస్‌హెచ్‌ఒ చిరంజీవి తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం విలేకరులతో మాట్లాడారు. ఇటీవల పోలాకి స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ కేసులో పట్టుబడిన రెండు బైక్‌ను ఉదయం 10 గంటలకు వేలం వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు పాల్గొవాలని కోరారు.

రోగులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

70 మందికి నేత్ర వైద్య పరీక్షలు

కవిటి: మండలంలోని కుసుంపురం పంచాయతీ కళింగ పట్నంలో శనివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిచారు. హెల్ప్ ఏజ్ ఇండియా సౌజన్యంతో సోంపేట నేత్రాస్పత్రి ఆధ్వర్యాన నిర్వహించిన ఈ శిబిరంలో 70 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 17 మందికి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. వీరిని సోమవారం ఉచితంగా అంబులెన్ ద్వారా సోంపేట ఆరోగ్యవరం కంటి ఆస్పత్రిలో నేత్ర చికిత్సలు నిర్వహిస్తామని వైద్య సిబ్బంది తెలిపారు. శిబిరంలో వైద్య సహాయకులు బి.ఉగ్రసేన్, కుసుంపురం సర్పంచ్ ఊర్మిల బిసాయి, శివ బిసాయి, ఉప సర్పంచ్ లండ ధర్మరాజు, ఎఎన్ఎం కృష్ణవేణి, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

దూర విద్యలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

రణస్థలం : ఇంటర్మీడియెట్ దూరవిద్య కోర్సులో చేరేందుకు డ్రాపౌట్ల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రణస్థలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్.సూర్యప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణత సాధించి వివిధ కారణాలతో ఇంటర్మీడియట్ మొదటి, రెండో సంవత్సరాల చదువును మధ్యలో మానేసిన వారు అర్హులని పేర్కొన్నారు. పదో తరగతి ఒరిజనల్ ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, పాస్పోర్టు సైజ్ ఫొటోలతో ఈ నెల 26లోగా కళాశాలలో సంప్రదించాలని కోరారు.

ఎమ్మెల్యే రెడ్డి శాంతికి సన్మానం

కొత్తూరు : మండలంలోని నేరడి పంచాయతీ మెట్టూరు సమీపంలో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని ఎమ్మెల్యే రెడ్డి శాంతి శనివారం సందర్శించారు. ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులు ఆమెకు దుశ్శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి కె.భ్యాగవతి, పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, సర్పంచ్‌లు పి.సాధుబాబు, కె.రత్నాలు, ఎం.చక్రపాణి, వైసిపి నాయకులు బి.శ్రీను, జి.ఆనందరావు, రామారావునాయుడు పాల్గొన్నారు.